క్లుప్తంగా

ఇంజినీర్స్ డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఉండి: అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియర్ ఇంజినీర్స్ డైరీని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరిచుకుని ఆవిష్కరించారు. అసోసియేషన్ స్టేట్ జాయింట్ సెక్రటరీ అయ్యప్ప, జిల్లా అధ్యక్షుడు రాజేష్, అసోసియేట్ అధ్యక్షుడు సురేష్, జనరల్ సెక్రటరీ సాయిరాం, ఉమెన్ సెక్రటరీ రమ్య, వైస్ ప్రసిడెంట్ శివకుమార్, అర్గనైజింగ్ కార్యదర్శి స్వాతి, కిరణ్, టెక్నికల్ సెక్రటరీ భోగరాజు, వెన్నెలరాణి, జాయింట్ సెక్రటరీ హేమంత్‌సాయి, శుభాకర్, ట్రెజరర్ రూపేష్, దుర్గసాయి, వీవీ సత్యనారాయణ, మండల కార్యవర్గ సభ్యుల సమక్షంలో డైరీని విడుదల చేశారు.

అయోధ్య శ్రీరామ అక్షింతల పంపిణీ

వీరవాసరం: అయోధ్య శ్రీరామ మందిర శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ పంపిన అక్షింతలు, రామ మందిరం ఫొటో, ఆహ్వాన పత్రం మండలంలోని నవుదూరు గ్రామంలో సోమవారం నుంచి పంపిణీ ప్రారంభమైంది. కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావడం ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కోడి నరసింహం, బొల్లంపల్లి ప్రసాద్, చేకూరి లక్ష్మోజి, పాండు భవాని, కోడి తాతారావు, పంపన నరసింహమూర్తి, పంపన వినాయక, వేండ్ర భోగేశ్వరరావు, శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.

బాలోత్సవంలో విజేతలకు బహుమతులు



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

భీమవరం: భీమవరంలో నిర్వహించిన బాలోత్సవంలో విద్యా, సాంస్కృతిక పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసినట్లు నిర్వాహకుడు ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు. బాలోత్సవంలో భీమవరం పట్టణంతో పాటు భీమవరం, వీరవాసరం, ఆకివీడు, ఉండి, కాళ్ల, పాలకోడేరు మండలాల్లోని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలకు చెందిన 1,500 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు చెప్పారు. వీరిలో విజేతలైన 220 మందికి బహుమతులు అందజేసినట్లు తెలిపారు. బాలోత్సవం నిర్వహణకు 100 వలంటీర్లు, వివిధ స్వచ్ఛం సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారని ప్రసాదరాజు వివరించారు.

ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు



జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న స్టేట్ కో ఆర్డినేటర్ విజయలక్ష్మి

పాలకోడేరు: ప్రభుత్వం ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశంతో రెండో దఫాగా నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష (జేఏఎస్) క్యాంపు సమర్థవంతంగా నిర్వహించాలని జాస్–2 రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన పాలకోడేరులో బుధవారం నిర్వహించే జాస్–2 క్యాంప్ ఏర్పాట్లను సోమవారం రాత్రి ఆమె పరిశీలించారు. విజయలక్ష్మి, డీఎంహెచ్‌ఓ మహేశ్వరరావులు పాలకోడేరు పీహెచ్‌సీ డాక్టర్ రంగంనాయుడు, సీహెచ్‌వీ సత్యనారాయణ, సూపర్‌వైజర్ శంకర్, వైద్య సిబ్బందికి జాస్–2 నిర్వహణపై అవగాహన కల్పించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తిస్థాయిలో క్యాంపును విజయవంతం చేయాలని సూచించారు.

అన్న, వస్త్రదానం



చెరుకువాడలో వస్త్రదానం చేస్తున్న సర్పంచ్ సాంబశివరావు, దాత బాబూరావు

ఉండి: ఉండి మండలం చెరుకువాడలో దాత కొండవేటి బాబూరావు ఆర్థిక సాయంతో 200 మంది వృద్ధులకు వస్త్ర, అన్నదానం చేశారు. న్యూ ఇయర్‌ను పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, గ్రామ సర్పంచ్ కొండవేటి సాంబశివరావు (శివయ్య) ముఖ్య అతిథిగా హాజరై వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. కొత్త సంవత్సరంలో పది మందికి మంచి చేయాలని కృతనిశ్చయంతో దాత బాబూరావు ముందుకు రావడం సంతోషమని పేర్కొన్నారు. ప్రపంచమంతా సంతోషంగా ఉండే కొత్త ఏట వృద్ధులు, నిరుపేదలకు వస్త్ర, అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



వీరవాసరం: ప్రభుత్వ విప్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు



భీమవరం(ప్రకాశంచౌక్): జేసీ ఎస్ రామ్‌సుందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు, ఉద్యోగులు



ఆకివీడు : డీసీసీబీ చైర్మన్ పీవీఎల్‌ను గజమాలతో సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

భీమవరం(ప్రకాశంచౌక్): జిల్లా జాయింట్ కలెక్టరు క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి, జిల్లా అధికారులు, ఉద్యోగుల సమక్షంలో భారీ కేకును జిల్లా జాయింట్ కలెక్టరు కట్ చేశారు. జిల్లా ప్రజలు, రైతులు, జిల్లా అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, చిరు ఉద్యోగులు తదితరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, ప్రతినిధులు, చిరుద్యోగులు జాయింట్ కలెక్టరును కలిసి పూల బోకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 సంవత్సరంలో జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. జిల్లాలో మంచి పంటలు పండి, విద్య, పారిశ్రామిక పరంగా కూడా మంచి అభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవోలు కె.శ్రీనివాసులు రాజు, ఎం.అచ్యుత అంబరీష్, కె.చెన్నయ్య, జిల్లా, మండలాల అధికారులు, చిరుద్యోగులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

వీరవాసరం: నూతన సంవత్సర వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ప్రభుత్వ విప్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు బొకేలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గ నాగమల్లేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్, అండలూరు సొసైటీ చైర్మన్ మానుకొండ ప్రదీప్ కుమార్, గొలగాని సత్యనారాయణ, కడలి ధర్మారావు, మాజీ జెడ్పీటీసీ పోలిశెట్టి సత్యనారాయణ, సర్పంచులు గూడూరి ఓంకారం, గెద్దం భారతి, చికిలే మంగతాయారు, వీరవల్లి శ్రీనివాసరావు, బీశెట్టి లక్ష్మి, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు కేకులను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్య, ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

మళ్లీ సీఎంగా జగనే

భీమవరం అర్బన్: నూతన సంవత్సరంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, నియోజకవర్గంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎంపీపీల సంఘ జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరంలోని మండల పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం పలువురు నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు ఎంపీపీకి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో ఎంపీడీవో కె.వెంకటలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు, మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి నామన మహేష్, జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ కొట్టి కుటుంబరావు, సర్పంచ్‌లు తిరుమాని శ్రీను, కోళ్ల బాలకృష్ణ, ఆరేటి పెద్దబ్బు, చిల్లే వెంకటేష్, బూరబత్తుల రామ్మూర్తి, జల్లా కొండయ్య, కేతా నాగబాబు, ఎంపీటీసీలు బొమ్మిడి కొండరాజు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలి

భీమవరం: నూతన సంవత్సరంలో అందరి జీవితాలు ఆనందదాయకం కావాలని, ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ప్రభుత్వ విప్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆకాంక్షించారు. సోమవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, పార్టీలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నియోకవర్గం అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేస్తానన్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రముఖుల శుభాకాంక్షలు

ఆకివీడు: పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు ఒకరికొకరు కొత్త శుభాకాంక్షలు తెలుపుకున్నారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజును వైఎస్సార్‌సీపీ శ్రేణులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను) నివాసంలో నూతన సంవత్సర వేడుక నిర్వహించారు. సీనియర్ నాయకులు కనుమూరి అబ్బాయిరాజు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పళ్లెం అరుణకుమారి, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే రసూల్‌బీబీ, మోప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, ఏఎంసీ మాజీ అధ్యక్షుడు మోటుపల్లి గంగాధరరావులను పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఎంపీపీ కఠారి జయలక్ష్మి ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా తన నివాసంలో ఆమె కేకును కట్ చేశారు. మరో ఐదేళ్లు జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కందుల వాణి, పంచాయతీరాజ్ ఏఈ రమణమ్మ, సర్పంచ్ బేబీ స్నేతు, పాతపాటి శ్రీనివాసరాజు, కఠారి కేశవరావు, ఏఓ శ్రీకర్, కఠారి రామకృష్ణ(రాము) తదితరులు పాల్గొన్నారు.

ఉండిలో ఆహ్లాదంగా నూతన సంవత్సర వేడుకలు

ఉండి: నూతన సంవత్సర వేడుకలు ఆహ్లాదకరంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, టీటీడీ మాజీ సభ్యుడు గోకరాజు రామరాజు, క్షత్రి కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు(వాసు)లను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గమహంకాళి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, రాష్ట్ర క్రిష్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కొప్రపాటి అనిత, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, రణస్తుల మహంకాళి, కరిమెరక చంద్రరావు, గలావిల్లి ధనుంజయ, కరిమెరక శివనాగరాజు తదితరులు పాల్గొన్నారు. భీమవరంలో జాయిట్ కలెక్టర్ రామసుందర్‌రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసులు రాజులను ఉండి తహసీల్దార్ యేడిద శ్రీనివాస్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్డీఓ సమక్షంలో నిర్వహించిన ఈ వేడుకలో తహసీల్దార్ శ్రీనివాస్‌తో కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో డీటీ ఎస్వీఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డే సీఎం



కాళ్ల : పీవీఎల్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి

కాళ్ల: పేద ప్రజల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తోన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అవ్వటం ఖాయమని డీసీసీబీ చైర్మన్ నరసింహరాజు అన్నారు. కాళ్ల మండలం పెదఅమీరం పార్టీ క్యాంప్ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజవర్గంలోని పార్టీ శ్రేణులు అభిమానుల సమక్షంలో పీవీఎల్ కేక్ కట్ చేశారు. వారికి కేకు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో 175కి 175 సీట్లు వైఎస్సార్ సీపీ గెలుపొందడం ఖాయమని అన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందుతాయని చెప్పారు. ముఖ్యమంత్రికి జగన్‌కు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గం ప్రజలు 2024 సంవత్సరం అంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పీవీఎల్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెనుమత్స విశ్వనాధరాజు, జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు,కోపల్లె సొసైటీ అధ్యక్షులు వేగేశ్న జయ రామ కృష్ణంరాజు, జిల్లా ఆక్వా సలహా మండలి సభ్యులు పెనుమత్స దుర్గాప్రసాద్ రాజు, సాగిరాజు హరి వర్మ, కాళ్ల, ఉండి, పాలకోడేరు, మండల కన్వీనర్లు గణేశ్న రాంబాబు, పెనుమత్స ఆంజనేయరాజు, కటిక శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



ఆకివీడు : పెద కాపవరంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తున్న ఎంపీపీ జయలక్ష్మి



ఉండి : డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



ఉండి : ఆర్డీఓ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం



ఉండి : జేసీకి బొకే ఇస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

కాళ్లకూరు వెంకన్న ఆలయానికి విరాళాలు



దేవస్థానం ఈఓ అరుణ్‌కుమార్‌కు విరాళం అందిస్తున్న దాతలు

కాళ్ల: కాళ్ల మండలం కాళ్లకూరు వెంకటేశ్వరస్వామి దేవస్థానం అన్నదాన భవనానికి పలువురు విరాళాలు అందించినట్లు దేవస్థానం ఈఓ మోకా అరుణ్ కుమార్ సోమవారం తెలిపారు. కాళ్లకూరుకు చెందిన యతిరాజు గోష్టి (మహిళా భక్త బృందం) శాశ్వత నిత్య అన్నదాన పథకానికి రూ.1 లక్ష, అన్నదాన భవనానికి రూ.50 వేలు అందించినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన దివంగత నంబూరి సత్యనారాయణ రాజు(రాజపాలెం) జ్ఞాపకార్థం వారి భార్య అన్నపూర్ణ, కుమారులు దుర్గ సత్యనారాయణ రాజు, సురేష్ రాజులు నిత్య అన్నదాన పథకానికి రూ.25 వేలు, అన్నదాన భవన నిర్మాణానికి రూ.50 వేలు విరాళం అందించినట్లు వివరించారు. దాతలకు ప్రత్యేక దర్శనం కల్పించి స్వామివారి ప్రతిమతో సత్కరించామని తెలిపారు.

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు



మొగల్లు సెయింట్ పాల్ లూథరన్ చర్చిలో శుభాకాంక్షలు తెలుపుతున్న క్రైస్తవులు



చర్చిలో ప్రార్థన చేస్తున్న విశ్వాసులు

పాలకోడేరు: మండలంలోని ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు సర్పంచులు, ఎంపీపీ భూపతిరాజు చంటి రాజు, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు, ఉద్యోగులు ఉన్నతాధికారులను అధికారులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని మొగల్లు, పాలకోడేరు, గొడలకోడేరు, కోరుకొల్లు, మైప, శృంగవృక్షం, పెన్నాడ, విస్సాకోడేరు, వేండ్ర, కుముదవల్లి, గరగపర్రు తదితర లూథరన్ చర్చిల్లో నూతన సంవత్సరం సందర్భంగా ప్రార్థనలు చేశారు. క్రైస్తవులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మొగల్లు సెయింట్ పాల్ లూథరన్ చర్చిలో ఇవాంజెలిస్ట్ గోపే సాల్మన్ రాజు ప్రసంగిస్తూ పాపాన్ని విడిచి ప్రార్థనా జీవితాన్ని కలిగి ఉండాలని ఉపదేశించారు. ప్రతి ఒక్కరూ క్రీస్తు మార్గంలో నడవాలని సూచించారు. ఆరాధన గీతాలు, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కోనలపల్లి నాని, బలే పెద్దులు, చిగురుపాటి మాణిక్యాలరావు, సంఘ పెద్దలు చిల్లా రత్నరాజు, గోడి భూషణం, మైలా బత్తుల వెంకటరావు, కేదాసి చిట్టిబాబు, గుర్రం డేవిడ్, స్త్రీల సమాజం యూత్ సభ్యులు, సండే స్కూల్ విద్యార్థులు, సంఘస్తులు, విశ్వాసులు పాల్గొన్నారు.

జేసీఐ రైజింగ్ సంస్థకు అవార్డుల పంట



అవార్డులతో జేసీఐ రైజింగ్ సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ జేసీఐ పాలకొల్లు రైజింగ్‌కు అవార్డులు వచ్చినట్లు జేసీఐ అధ్యక్షురాలు డాక్టర్ కావలి మౌని సోమవారం తెలిపారు. ఇటీవల బెంగళూరులో నిర్వహించిన నేషనల్ కాన్ఫరెన్స్‌లో పట్టణ జేసీఐకి అవుట్ స్టాండింగ్ నేషనల్ అవార్డు, నేషనల్ ప్రెసిడెంట్ అవార్డు, అప్రిసియేషన్ అవార్డులు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా జేసీఐ ఫస్ట్ లేడీ జోన్ చైర్మన్‌గా మీనా మణిదీప్తి, జోన్ డైరెక్టర్‌గా డాక్టర్ కావలి మౌని, జోన్ కో ఆర్డినేటర్‌గా కారుమూరి ప్రదీప్ ఎంపికయ్యారు. 2024 జేసీఐ రైజింగ్ ప్రెసిడెంట్‌గా మామిడి కౌశిక్ ఎంపికయ్యారు. నూతనంగా ఎంపికైన సభ్యులను పలువురు సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వంకధార వేణు, తరుణ్ సాయి, మనోజ్ విష్ణు, సోమయాజులు, సవిత, బిందూ, అనూష పాల్గొన్నారు.

ప్రార్థనలతో నూతన సంవత్సరానికి స్వాగతం



ఎన్నార్పీ అగ్రహారం ట్రినిటీ లూథరన్ చర్చ్‌లో క్యాండిల్స్ వెలుగులో ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు

ఉండి: నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ మండలంలోని అన్ని చర్చ్‌ల్లోను క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బుధవారం రాత్రి నుంచి గురువారం తెల్లవారు జాము వరకు ప్రార్థనలు నిర్వహించారు. ఎన్నార్పీ అగ్రహారం ట్రినిటీ లూథరన్ చర్చ్‌లో క్రైస్తవులు కొవ్వొత్తుల వెలుగులో నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ప్రార్థనలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో పేరిష్ పాస్టర్స్ రెవరెండ్ వి.నెహ్రూ, రెవరెండ్ డేవిడ్ లివింగ్‌స్టన్, రెవరెండ్ మానుకొండ ప్రసన్నకుమార్, అడిషినల్ పాస్టర్ రెవరెండ్ మార్కురాజు, సీఆర్ పి.కరుణాకర్, సంఘ పెద్దలు గుమ్మడి అమృతరావు, చుక్కా శేఖర్, ఆలమూరి శ్యాంబాబు, పీసీసీ సకిలే వెంకట్, చిగురుపాటి కర్నేలు, క్యాషియర్ పారుపూని ప్రశాంత్‌కుమార్, కార్యదర్శి ముత్యం అనిల్, యూత్, స్త్రీల సమాజం, పురుష సమాజం, సండె స్కూల్ తదితర ప్రతినిధులు, ఆయా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కొత్త ఏడాదిలో కిటకిటలాడిన శివాలయాలు



మొగల్తూరు వనమల్లికార్జున స్వామి ఆలయంలో శివలింగాన్ని దర్శించుకుంటున్న భవానీలు

మొగల్తూరు: నూతన సంవత్సరం సోమవారంతో ప్రారంభం కావడంతో మండలంలో శైవ క్షేత్రాలన్నీ భక్తులు, భవానీలు, అయ్యప్పలతో కిటకిటలాడాయి. మొగల్తూరులోని పురాతన పార్వతీ విశ్వేశ్వర స్వామి ఆలయం, వనలమల్లికార్జున స్వామి ఆలయం, పేరుపాలెంలోని చంద్రమౌళీశ్వర స్వామి ఆలయం, కాళీపట్నలోని కాళికేశ్వర స్వామి ఆలయం, ముత్యాలపల్లిలోని భువనేశ్వరీ సమేత శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రీశైలం తరువాత శివలింగాన్ని తాకి పూజలు చేసుకునే అవకాశం ఉండటంతో భక్తులు వేకువజాము నుంచి ఆలయాలకు పోటెత్తారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

జూదరుల అరెస్ట్

ఉండి: ఉండి కోండ్రోతు పేట రైల్వే ట్రాక్ సమీపంలో పేకాట శిబిరం నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు సోమవారం తెలిపారు. రూ.4,290 నగదు, నాలుగు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఏఎస్సై ఎ.సూర్యనారాయణ పేర్కొన్నారు.

ఇంటి వద్దకే రేషన్ బియ్యం



ఆకివీడు సంతపేటలో వ్యాను వద్ద రేషన్ బియ్యం అందిస్తున్న దృశ్యం

ఆకివీడు: రేషన్ వాహనాల్లో ఒకటో తేదీ ఉదయం నుండే ఆయా ప్రాంతాలకు వెళ్లి లబ్ధిదారులకు బియ్యం అందజేశారు. నూతన సంవత్సరంలో ఉదయాన్నే బియ్యం ఇంటికి రావడతో వారు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామాలు, పట్టణంలో రేషన్ వాహనాల వద్ద లబ్ధిదారులు క్యూ కట్టారు. కొన్ని చోట్ల సర్వర్ ఇబ్బందులతో కొంత ఆలస్యం అయినప్పటికీ సోమవారం మండలంలో అధిక శాతం మందికి బియ్యం సరఫరా చేశామని తహసీల్దార్ విజయలక్ష్మి చెప్పారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భీమవరం: తమ సమస్యలను పరిష్కారించాలని భీమవరంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరసన కార్యక్రమం సోమవారం 7వ రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు చెవులో పువ్వులు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కరోనా సమయంలో మున్సిపల్ కార్మికులు చేసిన సేవలు వెలకట్టలేనివని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాలో సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు బి.వాసుదేవరావు, జి.నాని, ఎం.రాజు, ధనలక్ష్మి, బంగారు మరియమ్మ, పద్మ, వరలక్ష్మి, ఎస్.విశ్వనాథం, ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

ఉండి: రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ రూ.3 వేలకు పెంచింది. ఈ మొత్తాన్ని మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు ఉండి మండలం మహదేవపట్నంలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ లాంఛనంగా ప్రారంభిస్తారని వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించే ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలన్నారు.

నరసాపురంలో..

నరసాపురం: వైఎస్సార్ పింఛన్ పంపిణీ కార్యక్రమం మంగళవారం ఉదయం 9 గంటలకు కాటన్ పార్కు వద్ద నిర్వహించనున్నట్టు మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు చెప్పారు. ఈనెల నుంచి ప్రభుత్వం లబ్ధిదారులకు పింఛన్ను రూ.3 వేలకు పెంచి ఇస్తుందని చెప్పారు. పట్టణంలోని 31 వార్డులకు సంబంధించి పెంచిన పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు.